క్లుప్తంగా

స్పందనకు ఒక అర్జీ

హనుమంతునిపాడు: స్థానిక రెవెన్యూ కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందనకు ఒకే ఒక్క అర్జీ వచ్చినట్లు తహసీల్దార్ ఎస్.హరిబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి ఆన్‌లైన్ ఒకరి భూమి మరొక రైతుపై ఎక్కించుకున్నట్లు అర్జీ వచ్చిందన్నారు. వచ్చిన అర్జీని పరిశీలించి వారంలో పరిష్కరిస్తామన్నారు.

భక్తిశ్రద్ధలతో రాముల వారికి పొంగళ్లు



విద్యుత్‌దీపాలతో అలంకరించిన ఆలయం

పీసీపల్లి: మండల పరిధిలోని బుడ్డారెడ్డిపల్లిలో నూతనంగా నిర్మించిన దేవాలయంలో 41 రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామికి భక్తులు పొంగళ్లు పెట్టి మొక్కులు తీర్చుకున్నారు. అలాగే ధ్వజ స్థంభ ప్రతిష్ట కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు.

నేడు సబ్ జూనియర్ బాస్కెట్ బాల్ ఎంపికలు

కందుకూరు రూరల్: ఉమ్మడి ప్రకాశం జిల్లా సబ్ జూనియర్ బాల, బాలికల బాస్కెట్ బాల్ ఎంపికలు స్థానిక టీఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానం మంగళవారం సాయంత్రం 3 గంటలకు నిర్వహించనున్నట్లు జిల్లా సెక్రటరీ టి.సుబ్బారావు తెలిపారు. ఎంపికైన బాల, బాలికలు ఈ నెల 21 నుంచి 23వ తేదీ వరకు తూర్పుగోదావరి జిల్లా పెద్దాపురంలో జరిగే 8వ సబ్ జూనియర్ రాష్ట్ర ఛాంపియన్‌షిప్‌లో పాల్గొంటారని తెలిపారు. ఆసక్తి ఉన్న క్రీడాకారులు ఎంపికలకు హాజరు కావాలని కోరారు.

గ్రంథాలయానికి పాఠకుల సంఖ్య పెంచాలి



రికార్డులు తనిఖీ చేస్తున్న ఆదిలక్ష్మి

కొండపి: గ్రంథాలయానికి రోజూ వచ్చే పాఠకుల సంఖ్యతోపాటు మెంబర్‌షిప్‌ను పెంచాలని జిల్లా గ్రంథాలయ శాఖ కార్యదర్శి కె.ఆదిలక్ష్మమ్మ సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలోని గ్రంథాలయాన్ని సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రంథపాలకుడు బి.కోటేశ్వరరావుకు సూచనలిచ్చారు. గ్రంథాలయ సెస్‌ను సైతం పెంచేందుకు కృషి చేయాలని చెప్పారు.

కారంచేడు మృతవీరులకు నివాళి



కారంచేడు మృతవీరులకు నివాళి

ఉలవపాడు: మండల పరిధిలోని కరేడు పంచాయతీ అలగాయపాలెంలో సోమవారం కారంచేడు మృతవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఐయఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి ఆర్ మోహన్ మాట్లాడుతూ కారంచేడు నరమేధానికి 38 ఏళ్లు నిండాయని, దళితులపై దాడులు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. దళితులు, ప్రగతిశీల శక్తులు, ప్రజాస్వామ్యవాదులు దళిత గిరిజనులపై జరుగుతున్న దాడులను ఖండించాలని తెలిపారు. రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అఖిల భారత రైతుకూలీ సంఘ నాయకులు రవి, ఆశీర్వాదం, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

కోదండ రామస్వామికి ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో స్వామి

కందుకూరు: శ్రీరాముని జన్మనక్షత్రమైన పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకుని సోమవారం పెద్ద బజార్‌లోని కోదండ రామస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంచామృతం, చందనాభిషేకం వంటి విశేష పూజలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామిని దర్శించుకున్నారు. అర్చకులు రామచంద్రస్వామి మాట్లాడుతూ స్వామి జన్మనక్షత్రం రోజును స్వామిని దర్శించుకుంటే అద్భుతమైన ఫలితాలు ఉంటాయని, పునర్వసు నక్షత్రం రోజు ప్రతి నెలా స్వామికి ప్రత్యేక పూజలు జరుగుతాయని వివరించారు. ఆలయ ప్రెసిడెంట్ మురారిశెట్టి వెంకట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్



కాకుటూరివారిపాలెంలో సర్టిఫికెట్లు అందిస్తున్న వరికూటి అశోక్‌బాబు

- ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

కనిగిరి రూరల్: అర్హులైన ఏ ఒక్కరికీ అన్యాయం జరగకూడదనే ఉన్నత లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష పథకం చేపట్టారని ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. మండలంలోని పునుగోడులో జగనన్న సురక్ష పథకంలో లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాల పంపిణీ చేశారు. వైస్ ఎంపీపీ తిరుపతిరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ నూరు శాతం అర్హులకు సంక్షేమ ఫలాలు అందిచాలన్నదే ప్రభుత్వ లక్ష్యంగా తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందచేస్తున్నట్లు వివరించారు. జగనన్న సురక్షా పథకంలో 11 రకాల ధ్రువీకరణ పత్రాలను ఉచితంగా ఇంటింటికి తిరిగి జల్లెడ పట్టి మరీ అందచేస్తున్నట్లు చెప్పారు.

మంచి చేసిన వారిని మళ్లీ ఆదరించండి

వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికీ మేలు జరుగుతున్నట్లు చెప్పారు. 28 సంక్షేమ పథకాలతో అర్హత కల్గిన వారందరిక సంక్షేమ ఫలాలు అందచేస్తున్నట్లు చెప్పారు. రూ. 2 లక్షల కోట్ల రూపాయలు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకే జమ చేసినట్లు చెప్పారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకే పాలనను తీసుకొచ్చినట్లు వివరించారు. టీడీపీ హయాంలో పచ్చచొక్కాల వారికే సంక్షేమ పథకాలు వచ్చాయన్నారు. దోచుకో.. దాచుకో అన్న రీతిలో టీడీపీ నేతలు అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని దుయ్యబట్టారు. రానున్న ఎన్నికల్లో మంచి చేసిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వాని మళ్లీ ఆదరించాలని కోరారు. సర్పంచ్ తిమ్మయ్య, కనిగిరి మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్, సింగిల్ విండో చైర్మన్, పార్టీ మండల అధ్యక్షుడు సంగు సుబ్బారెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి, పిల్లి లక్ష్మీనారాయణరెడ్డి, శ్రీహరిరెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి, గంగరాజు, నారాయణరెడ్డి, ఎంపీడీఓ జేవీబీ మల్లికార్జునరావు, ఈఓఆర్‌డీ అన్నమ్మ, కార్యదర్శి వేల్పుల రవికుమార్, వీఆర్వో రాధ, కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



పామూరులో సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

చిన ఇర్లపాడులో జరిగిన జగనన్న సురక్షలో తహసీల్దార్ యు పుల్లారావు, ఏఓ ఫ్రాన్సిస్ బాబు, సర్పంచ్ ముద్దా దానమ్మ, ఉప సర్పంచ్ సంగు బ్రహ్మారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో సమస్యల పరిష్కారం

పామూరు: జగనన్న సురక్ష ద్వారా సమస్యలు సత్వరం పరిష్కారమవుతాయని ఎంపీపీ గంగసాని లక్ష్మి, ఎంపీడీఓ వి.శ్రీనివాసులు, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి అన్నారు. పామూరు రెండో సచివాలయం, మండలంలోని కంబాలదిన్నె సచివాలయంలో సోమవారం జగనన్న సురక్ష నిర్వహించారు. ఈసందర్భంగా వివిధ రకాల సర్టిఫికెట్ల కోసం యాప్‌లో నమోదుచేసుకున్న వారికి 11 రకాల ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు.

ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యను తెలుసుకుని వారి గడపవద్దకే వెళ్లి వారి సమస్యలను పరిష్కరిస్తూ ప్రజలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం నిలుస్తుందన్నారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి, ఈఓఆర్డీ వి.బ్రహ్మానందరెడ్డి, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, కో ఆప్షన్ నాయబ్‌రసూల్, పార్టీ యూత్ మండల అధ్యక్షుడు యాదాల సాయికిరణ్, పట్టణ అధ్యక్షుడు చాంద్‌బాషా, సర్పంచ్ రాగమ్మ, ఆకుపాటి వెంకటేష్, షేక్ అబ్దుల్, ఓగూరి ఏడుకొండలు, గోవిందయ్య, ఎస్.నాయబ్‌రసూల్ తదితరులు పాల్గొన్నారు.



కామేపల్లిలో మాట్లాడుతున్న డీఎల్‌డీఓ ఉషారాణి

జగనన్న సురక్షతో సత్వర సేవలు

టంగుటూరు: అర్హులందరికీ సత్వర సేవలందించడమే జగనన్న సురక్ష ప్రధాన ఉద్దేశమని వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. టంగుటూరు మండలం లోని కాకుటూరివారిపాలెం, కందులూరు సచివాలయాలల్లో జగనన్న సురక్ష కార్యక్రమంలో సోమవారం పాల్గొన్నారు. లబ్ధిదారులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ సంజీవరావు, ఎంపీడీఓ రత్నజ్యోతి, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు, మండల జేసీఎస్ కన్వీనర్ చింతపల్లి హరిబాబు, సర్పంచులు మల్లవరపు పేరమ్మ, పసుమర్తి ఈశ్వరమ్మ, ఏఎంసీ డైరెక్టర్ టంగుటూరి రామకృష్ణ, మన్నం వెంకయ్య, ఉప్పలపాటి రామరాజు, సత్యనారాయణరాజు, పి.ఆనంద్, మేదరమిట్ల భరత్‌రెడ్డి, ఎంపీటీసీ టి.నవనీతమ్మ, సచివాలయ కన్వీనర్లు కంజుల అంజిరెడ్డి, టి.శేషకుమారి, మేడికొండ రంగారావు, తొట్టెంపూడి చిన్నఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

సింగరాయకొండ: ప్రభుత్వం నిర్వహిస్తున్న జగనన్న సురక్ష పేదలకు వరమని డీఎల్‌డీఓ ఉషారాణి పేర్కొన్నారు. జరుగుమల్లి మండలంలోని కామేపల్లిలో జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీటీ అరుణ ఆధ్వర్యంలో 620 మందికి సర్టిఫికెట్లు అందజేశారు. మూలగుంటపాడు సచివాలయం 2లో ఎంపీడీఓ జమీఉల్లా ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించి 880 మందికి సర్టిఫికెట్లు అందజే శారు. సర్పంచి డాక్టర్ బత్తుల శివరామిరెడ్డి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇంటి పట్టాలు



టంగుటూరు బుడబుక్కల కాలనీలో మాట్లాడుతున్న మంత్రి మేరుగు నాగార్జున, వరికూటి

- సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున

టంగుటూరు: అర్హులందరికీ ఇళ్ల పట్టాలు అందజేయడమే కాకుండా ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ద్వారా నిధులు కూడా మంజూరు చేయిస్తామని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున పేర్కొన్నారు. టంగుటూరులోని బుడబుక్కల కాలనీని సోమవారం ఆయన సందర్శించి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పేదల పక్షపాతి అని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. అమ్మ ఒడి, విద్యా దీవెన, వైఎస్సార్ చేయూత తదితర పథకాలు అందుతున్నాయా అని స్థానికులకు అడిగారు. జగనన్న సురక్ష ద్వారా కుల, జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు ఉచితంగా ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రత్నజ్యోతి, తహసీల్దార్ సంజీవరావు, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు, అనంతవరం సర్పంచి ఉప్పలపాటి శివరామరాజు, ఎంపీటీసీ బొడ్డు వాసంతి, తన్నీరు చిన్నవీరనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ధర్మపాలన

- ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్



లబ్ధిదారులకు బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్

పామూరు: ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పేదలను ఆదుకుని వారిని ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధర్మపాలన అందిస్తున్నారని ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్‌యాదవ్ అన్నారు. మండలంలోని బోడవాడ సచివాలయ పరిధిలోని బోడవాడ, అక్కంపేట గ్రామాల్లో సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్రా స్థానిక ప్రజాప్రతినిదులు ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీ, నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి వారికి రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అందిన సంక్షేమ పథకాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాల వల్ల ఆర్థిక లబ్ధి పొంది ఆ నగదును సద్వినియోగం చేసుకుంటున్న తీరుపై లబ్ధిదారులతో చర్చించి గడిచిన నాలుగేళ్ల కాలంలో ప్రభుత్వం నుంచి లబ్ధిదారునికి వచ్చిన మొత్తం పథకాల వివరాలతో కూడిన బుక్‌లెట్ అందజేశారు. ఈసందర్భంగా బోడవాడ గ్రామానికి చెందిన పలువురు గ్రామంలో వీధి లైట్ల సమస్యను పరిష్కరించాలని కోరగా తక్షణం సమస్యల పరిష్కరించాలని విద్యుత్‌శాఖాధికారులను ఆదేశించారు. ఇంటింటికీ కుళాయి పనులు ప్రారంభం కాలేదని ఎమ్మెల్యే దృష్టికి తేగా త్వరితగతిన పనులు ప్రారంభించి సకాలంలో నీటి సరఫరాకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. అక్కంపేట గ్రామానికి చెందిన పలువురు తమ గ్రామంకు బస్‌సౌకర్యం లేదని తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఎమ్మెల్యేకు తెలపగా స్పందించిన ఎమ్మెల్యే డీయంతో ఫోన్‌లో మాట్లాడి మరో రెండు రోజుల్లో అక్కంపేటకు బస్‌సౌకర్యం పునరుద్ధరణ జరుగుతుందని తెలపగా గ్రామస్తులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. గడప గడపకూ బోడవాడ, అక్కంపేట గ్రామాలకు వచ్చిన ఎమ్మెల్యే బుర్రా, స్థానిక నాయకులకు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపీపీ గంగసాని లక్ష్మి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి, ఎంపీటీసీ సవరం రత్తమ్మ, సర్పంచ్ దాసరి చినమాలకొండయ్య, దాసరి గోపాల్, గోవిందు కొండారెడ్డి, దొడ్డా నాగభూషణం, ఎక్కులూరి రమణారెడ్డి, బుర్రెడ్డి తిరిపాలురెడ్డి, దొడ్డా చెంచయ్య, బొడ్డు కోటేశ్వరరావు, వై.మాలకొండయ్య, కే.రవికిరణ్‌శర్మ, ఇగుటూరి రాములు, పీర్ల మహేంద్ర, చెంబేటి కొండయ్య, బచ్చు హజరత్, ఒంగోలు పుష్పరాజ్, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి, శ్రీరాం శ్రీనివాసులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి పెద్దపీట

- వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు
- జమ్ములపాలెంలో గడప గడపకు మన ప్రభుత్వం



మహిళకు సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందిస్తున్న వరికూటి అశోక్‌బాబు

టంగుటూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పేద ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేశారని వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని జమ్ములపాలెం గ్రామ సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. గడిచిన నాలుగేళ్లలో ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తూ బుక్‌లెట్లు అందించారు. ఈ సందర్భంగా వరికూటి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతలకు రైతు భరోసా నగదుతోపాటు ఆర్బీకేల ద్వారా సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ యంత్రాలు అందిస్తోందన్నారు. అలాగే పాడి రైతులకు జగనన్న పాల వెల్లువ ద్వారా గిట్టుబాటు ధర కల్పిస్తున్నట్లు తెలిపారు. సబ్సిడీపై దానా, గడ్డి అందిస్తూ పాడి రైతులను ఆదుకుంటున్నారన్నారు. రైతులకే కాదు అన్ని వర్గాల ప్రజలకు సమ న్యాయం చేస్తున్న జగనన్నని మరోసారి ఆశీర్వదించాలని వరికూటి కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ సంజీవరావు, ఎంపీడీఓ రత్నజ్యోతి, పంచాయతీ కార్యదర్శి అరుణకుమారి, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు, సర్పంచి రావూరి స్నేహ, సొసైటీ అధ్యక్షుడు రావూరి ప్రవీణ్‌కుమార్, ఉప సర్పంచి సూదనగుంట కిషోర్, దేవరంపాటి వీరరాఘవులు, రావూరి సూర్యనారాయణ, బెజవాడ భక్తవత్సలరావు, కాకుమాని కోటేశ్వరరావు, కొత్తపల్లి శ్రీనివాసులు, దేవరంపాటి హరిబాబు, యర్రగుంట నాగరాజు, గుండపరెడ్డి శ్రీహరిరెడ్డి, నల్లూరి సురేంద్ర, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

స్పందనకు 13 అర్జీలు

కందుకూరు: స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన, డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి 13 అర్జీలు వచ్చినట్లు కమిషనర్ ఎస్ మనోహర్ తెలిపారు. వీటిలో వ్యక్తిగత సమస్యలతో పాటు, రోడ్లు, మురికి కాల్వల నిర్మాణం, పారిశుధ్యం తదితర సమస్యలున్నట్లు తెలిపారు. స్పందనలో వచ్చిన అర్జీలపై వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే స్పందనకు రాలేని ప్రజలు నేరుగా 9177700267 నంబర్‌కు ఫోన్ చేసి సమస్యలు చెప్పవచ్చునని తెలిపారు.

పాఠ్యాంశాలపై దృష్టి సారించాలి

ఉలవపాడు: ఉపాధ్యాయులు పాఠ్యాంశాలపై దృష్టి సారించాలని ఎంఈఓ-1 ప్రసాదరావు అన్నారు. స్థానిక అంబేద్కర్‌నగర్‌లో ఎస్‌హెచ్‌పీ పాఠశాలను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎఫ్ఏఎస్ పరీక్షలు జరుగుతున్నందున పాఠ్యాంశాలను వాటి వర్కుబుక్కులపై తగిన శ్రద్ధ వహించాలని సూచించారు. జగనన్న విద్యాకానుక అందరికీ అందిందా లేదా అని పరిశీలించారు. పాఠశాల ఆవరణ బయట డ్రైనేజీ ఉన్న కారణంగా ఇంటర్వెల్ సమయంలో పిల్లల కదలికను పరిశీలించాలన్నారు. ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

నాడు-నేడు పనులు వేగవంతం చేయాలి

ఉలవపాడు: నాడు నేడు పనులను వేగవంతంగా నాణ్యతగా చేయాలని ఎంపీడీఓ చెంచమ్మ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లతో విద్యాశాఖాధికారులు సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాడు-నేడుకు సంబంధించి పనులను ప్రధానోపాధ్యాయులు నిరంతరం పరిశీలించాలన్నారు. సచివాలయ సిబ్బంది జీఈఆర్ సర్వే పూర్తి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓలు ప్రసాదరావు, రమణయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రసూల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రాజెక్టులో నీరు ఉండటంతోనే మరమ్మతుల్లో జాప్యం

- నీరు తగ్గిన వెంటనే మరమ్మతులు చేస్తాం
- ఈఈ సుగుణాపాల్

లింగసముద్రం: రాళ్లపాడు ప్రాజెక్టులో నీరు ఉండటంతో మరమ్మతులు చేసేందుకు వీలు కాలేదని, నీరు తగ్గిన వెంటనే ఎడమ కాలువ గేటుకు మరమ్మతులు చేస్తామని ఈఈ సుగుణాపాల్ తెలిపారు. గేటు మేలో మరమ్మతులు గురైందని, అయితే నీరు ఉండటంతో మరమ్మతులు చేయలేకపోయామన్నారు. మండలంలో ఆదివారం జరిగిన నారా లోకేష్ పాదయాత్రలో ప్రాజెక్టు ఎడుమ కాలువ గేటు గురించి మాట్లాడరని, గేటు మరమ్మతులకు నిధుల సమస్య లేదన్నారు. ప్రాజెక్టు ఆయకట్టు పరిధిలో పొలాలకు గత ఏడాది డిసెంబర్ నుంచి కుడి, యడమ కాలువలకు వరి, పత్తి పంటలకు రైతులకు కోరిక మేరకు నీరు విడుదల చేశామని తెలిపారు. కాలువలకు నిరంతరాయంగా నాలుగైదు నెలలు నీటిని విడుదల చేశామన్నారు. అయితే మే నెలలో నీటిని ఆపేందుకు ప్రయత్నిస్తుండగా ఎడమ కాలువ గేటు మరమ్మతులకు గురయిందని, విజయవాడ నుంచి ఇంజినీర్లను, మెకానిక్‌లను రప్పించి గేటుకు మరమ్మత్తులు చేసేందుకు ప్రయత్నించగా వీలు కాలేదన్నారు. నీరు గేటు పై వరకు ఉండడంతో మరమ్మతులు వీలుకాలేదన్నారు. ఎడమ కాలువకు రెండు గేట్లు ఉన్నాయని ఒక గేటు మాత్రమే మరమ్మతులకు గురైందని, ప్రస్తుతం నీరు దిగువకు వెళ్లకుండా చేశామన్నారు. ఎడమ కాలువకు లీకేజీ కూడా లేకుండా నీటిని ఆపివేశామన్నారు. ప్రస్తుతం ప్రాజెక్టులో 11.7 అడుగులు నీరు ఉందని, ఇంకా కొంచం నీరు తగ్గి వెంటనే గేటుకు మరమ్మతులు చేస్తామని, రైతులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

పిల్లల అలవాట్లు గమనించాలి

- డీఎస్పీ రామచంద్ర



మాట్లాడుతున్న డీఎస్పీ ఏ.రామచంద్ర

కందుకూరు రూరల్: పిల్లల అలవాట్లు, ప్రవర్తనను తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలని డీఎస్పీ ఏ రామచంద్ర అన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశపు హాలులో విద్యాశాఖ, పోలీస్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నివారణపై డివిజన్ స్థాయిలో అవగాహన కార్యక్రకమం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన డీఎస్పీ ఏ.రామచంద్ర మాట్లాడుతూ పూర్వం ఉమ్మడి కుటుంబాల్లో పెద్దలు పిల్లల సంరక్షణ పరిశీలించే వారని, ఇప్పుడు ఆ పరిస్థితులు లేకుండా పోయాయని తెలిపారు. డిప్యూటీ డీఈఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ సైన్స్ ఉపాధ్యాయులంతా పాఠశాలకు వెళ్లిన తర్వాత తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేసి మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలను వివరించాలన్నారు. పిల్లల పట్ల ప్రవర్తనపై గమనించేలా వారికి సూచనల, సలహాలు ఇవ్వాలన్నారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థి ప్రవర్తన, అలవాట్లను గుర్తించాలన్నారు. ఎస్సై హనీఫ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉంటే మాదకద్రవ్యాలను నివారించవచ్చన్నారు. ఎంఈఓ-2 కె.సుబ్బారెడ్డి అధ్యక్షత వహించిన కార్యక్రమంలో డివిజన్‌లోని బయాలజీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమాతో కుటుంబానికి భరోసా



మృతుని కుటుంబానికి నగదు అందిస్తున్న అధికారులు, నాయకులు

సీఎస్‌పురం(పీసీపల్లి): వైఎస్సార్ బీమా తో కుటుంబానికి భరోసా లభిస్తుందని నల్లమడుగుల సర్పంచ్ సూరిపోగు రాజమ్మ ఆంథోని తెలిపారు. మండల పరిధిలోని నల్లమడుగుల పంచాయతీలో సోమవారం వడ్లమాని హజరత్ మృతిచెందారు. సమాచారం తెలుసుకున్న సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ బీవీ నాయుడు సర్పంచ్ సూరిపోగు రాజమ్మతో కలసి మట్టి ఖర్చుల కింద మృతునికి కుటుంబానికి వైఎస్సార్ బీమా పథకంలో భాగంగా రూ.10వేలు అందించారు. సచివాలయ సిబ్బంది అనూష, ఏఎన్ఎం ఆంతోనమ్మ, వలంటీర్ నాగూర్, రిబకా, సుజాత, ప్రసన్న, నాయకులు పాల్గొన్నారు.

నర్సరీల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి



నర్సరీని పరిశీలిస్తున్న ఉద్యానశాఖాధికారి సంధ్య

మర్రిపూడి: ప్రతి నర్సరీల ఏర్పాటుకు ఉద్యాన శాఖ అనుమతి తప్పనిసరి అని ఉద్యానవన శాఖాధికారి డి.సంధ్య సోమవారం తెలిపారు. సోమవారం మండలంలోని గుండ్లసముద్రం గ్రామంలోని నర్సరీని ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉద్యానవనశాఖ ద్వారా రిజిస్టర్ చేసుకుని లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. లేదంటే నర్సరీ యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నర్సరీ యజమానులు ధ్రువీకరించిన డీలర్ వద్దనే విత్తనాలు కొనుగోలు చేసి, వాటికి సంబంధించిన బిల్లులు తీసుకోవాలన్నారు. అలాగే నర్సరీ నిర్వహణలో అశ్రద్ధ వహించినా చర్యలు తీసుకుంటామన్నారు. మిరపనారు కొనేటప్పుడు 45 రోజుల వయసు, 5 నుంచి 6 ఆకులు గల 8 సెంటీమీటర్లు పొడవు ఉన్నవి తీసుకోవాలని రైతులకు సూచించారు.

కస్తూర్బా విద్యాలయానికి సీపీయూ అందజేత



ఎస్ఓకు సీపీయూ అందజేస్తున్న దాత పబ్బతి నారాయణ

పామూరు: కస్తూరిబాగాంధీ బాలికా విద్యాలయానికి పామూరుకు చెందిన ఆర్యవైశ్యసంఘం నాయకుడు, దాత పబ్బతి వెంకట నారాయణ రూ.42 వేల విలువైన సీపీయూను అందజేశారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో విద్యాలయ ఎస్ఓ కటకం సజన అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీపీయూను దాత వెంకటనారాయణ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దాతలు ప్రభుత్వ విద్యాలయాలకు సాయంగా నిలవడం అభినందనీయమన్నారు. మండ్లా శైలజ, ఏఓ వాణి, విజయలక్ష్మి, సుజాత, హెప్సిబా, కృపావరం పాల్గొన్నారు.

నేడు జగనన్న సురక్షపై గ్రామసభలు

గుడ్లూరు: మండల కేంద్రమైన గుడ్లూరులో సచివాలయం -1లో జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా మంగళవారం గ్రామసభ నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ చంద్రసేన్ సోమవారం తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి ప్రారంభమయ్యే గ్రామసభకు అధికారులు, సచివాలయ ఉద్యోగులు, గ్రామ వలంటీర్లు, ప్రజలు హాజరుకావాలని ఎంపీడీఓ కోరారు.

వలేటివారిపాలెం: మండలంలోని శామీరపాలెం సచివాలయంలో మంగళవారం జగనన్న సురక్ష గ్రామసభ నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ షేక్ రఫీక్ అహ్మద్ తెలిపారు. గ్రామసభకు సచివాలయ సిబ్బంది, వలంటీర్లు హాజరు కావాలని కోరారు.

ఉలవపాడు: మండలంలోని కరేడు-2 సచివాలయ పరిధిలో మంగళవారం జగనన్న సురక్ష గ్రామసభ నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఎంపీడీఓ చెంచమ్మ తెలిపారు. ఉదయం 9 గంటలకు ఈ సమావేశం ప్రారంభంఅవుతుందన్నారు. మండల పరిధిలోని అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలన్నారు. కార్యక్రమానికి కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధరరెడ్డి హాజరవుతారని పేర్కొన్నారు.

లింగసముద్రం: మండలంలోని పెదపవని-3 సచివాలయ పరిధిలో మంగళవారం జగనన్న సురక్ష గ్రామసభ జరుగుతుందని ఎంపీడీఓ శేషుబాబు తెలిపారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి హాజరవుతారన్నారు. ఎంపీపీ, జెడ్పీటీసి, ఎంపీటీసీ, సర్పంచ్లు, వార్డుమెంబర్లు, మండలస్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, హాజరు కావాలని కోరారు.